352)సామంతం/బలహంస

ప॥ సరిగాడు వీడనవలదు జగమున రాజు వలచినది దేవులు। యిరవుగ నందరు లోకములోపల యిది నానుడిమాట
॥

చ॥ జగదేకబంధుడవట సకలజీవులకును గుఱుతుగ। మొగముచూపవయ్యా మీకు మ్రొక్కెద నిదె నేను।
తగులైన చుట్టరికము దాచగ నికనేలా। తెగరానిమమకారము తెలుపగవలెగాని॥

చ॥ యిరవైనప్రాణమవట యీచరాచరములకు అభయము। సతత మియ్యవయ్యా మాకును సన్నుతింతు నిన్ను।
మతి బాయనికూటంబులు మానుప మరి యాలా। జతనంబున జాలాబ్రియములు జరగవలెగాని॥

చ॥ నెలవైనయేలికవట నీదాసులకెల్లా, వేళలు। దెలియజెప్పవయా మిమ్మును తిరముగ గొలిచెదను।
బలువయిన శ్రీవేంకటేశ పరాకు లికనేలా। చెలరేగి నీసులభత్వమే చెల్లించవలెగాని॥